
# అపార్థం

'ఉమ'



"అంత దీర్ఘంగా ఏమిటి ఆలోచిస్తున్నావు రమా'' అని అడిగాను కారులో నా ప్రక్కనే కూర్చుని ఉన్న రమని.

మాట్లాడకుండా అంత నిశ్శబ్దంగా కూర్చోటం తన కలవాటు లేదసలు.

ఆలోచనలనుండి మేల్కొని ''ఏమిటండీ'' అంది ఉలిక్కిపడుతూ.

'ఆహా! ఏమిటంతగా ఆలోచిస్తున్నావు' అన్నాను మళ్ళీ.

'మా రాధ—గురించండీ' అన్నది నిట్టూరుస్తూ.

రాధ అంటే మా రమకి ప్రాణం. ఆమె వచ్చి మా ఇంట్లో వారం రోజులు ఉండి ఇవాళే వెళ్లిపోయింది. ఆమెను రైలెక్కించే వస్తున్నాము మేము.

"ఆ అమ్మాయికేం, అందమైనది. చక్కగా మాట్లాడుతుంది. హాయిగా పాడుతుంది. చదువుకుంది. ఉద్యోగం చేస్తోంది. డబ్బుఉంది. నేడో రేపో ఏ అదృష్టవంతుణ్ణో కట్టుకుని సుఖంగా ఉంటుంది. అసలింతకీ ఇంతవరకూ ఎందుకు చేసుకోలేదో నాకు బోధపడడంలేదు' అన్నాను తేలిగ్గా. ఆ అమ్మాయి గురించి రమ అంత బాధగా ఎందుకాలోచిస్తుందో నాకు అర్థంకాలేదు

నిర్లిప్తంగా నవ్వింది రమ. ఆ నవ్వులో విచారం నిండి ఉంది.

"రాధని చూసినవాళ్లంతా అలాగే అనుకుంటారు. కాని, దాని గురించి పూర్తిగా తెలిస్తే మీ రిలా అనరు'' అంది

'అంటే?' అడిగాను ఆశ్చర్యంగా.

"అది వివాహం చేసుకోదట. మొన్నకూడా చెప్పిచూశాను. 'లాభంలేదు రమా ! అది నా తరం కాదు' అంది. తను ప్రేమించి, తనను ప్రేమించిన వ్యక్తిని వదులుకుంది. అంత త్యాగం ఎందుకు చేసిందో కూడా నా కంతుచిక్కదు ' అన్నది రమ

"ఎవ్వరూ ఊర్కే త్యాగం చెయ్యరు రమా! ఏదో కొంత స్వార్థంలేనిదే మానవు డే పనీ చెయ్యడు. కనీసం నలుగురు తనను పొగడాలనో, లేకపోతే మరెవరో తనకు ఆజన్మాంతం కృతజ్ఞులుగా ఉండాలనో అయినా అనుకుంటాడు; ఆశిస్తాడు'' అన్నాను.

"లేదండీ; రాధ అందుకోసం చేయలేదు. అసలు అది ఎవరికొరకు తన జీవితాన్ని ఇలా తయారు చేసుకుందో, వారికి ఈ సంగతే తెలియదు. వారికే కాదు, నాకుతప్ప మరెవరికీ నిజం తెలియదు'' అంది

ఇంటిముందు కారాపుతూ "నాకు చెప్పవా ? రమా'' అని అడిగాను, అదేమిటో తెలుసుకోవాలన్న కుతూహలంతో.

"చెప్తాను. కాని, మీరెవ్వరికీ చెప్పనని మాట ఇవ్వాలి'' అంది.

'అలాగే' అన్నాను చేతిలో చేయివేస్తూ.

లోపలికి వెళ్లి డాబా ఎక్కి కూర్చున్నాం. 'చెప్పు రమా' అన్నాను; రమ చేతిని నా చేతిలోకి తీసుకొంటూ

రమ ప్రారంభించింది·

"అవి నేను ఇంటర్మీడియేటు చదివేరోజులు మా ఊళ్లో కాలేజీ లేదుగా. అందుకని విశాఖపట్నం వెళ్లాను. ఆడపిల్లలకి హాస్టలు లేదు. గది తీసుకొని ఉండాలి మా పిన్నిగారింట్లో దిగి, గది దొరకగానే వెళ్లిపోదా మనుకున్నా. కాని, అప్పటికే కాలేజీలు తెరచి నెలరోజులై పోవటాన్ని, గదే దొరకటంలేదు. ఏదో మాటల సందర్భంలో ఈ మాటే మా వెయిటింగ్ రూంలో అన్నాను

రాధ. 'నేనూ రూంలోనే ఉంటున్నానండీ అంత పెద్ద గదిలో ఒక్కర్తెనీ ఉండలేక మార్చేద్దామనుకుంటున్నాను కూడా. మీ కభ్యంతరం లేకపోతే, మనం కలిసి ఉండవచ్చు' అంది.

నాకు రాధతో అప్పటికి పెద్దపరిచయంలేదు. ఏదో ఒకటి రెండుసార్లు మాట్లాడానేమో. కాని ఆమె అంటే నాకు ఒకలాటి ఇష్టం కల్గింది. అందమైన ముఖం, చురుకైన కళ్లు, నవ్వుతూ నవ్విస్తూ తిరిగే తత్వం నన్నెంతో ఆకర్షించాయి.

"అలాగేనండీ'' అన్నాను మరో ఆలోచన లేకుండా

అయితే రేపు ఆదివారమేగా. మారిపోండి' అంది

మేం అలా రూంమేట్స్ అయ్యాం. తర్వాత ప్రాణస్నేహితులమయ్యాం. ఇంటరు సెకండియర్‌లో ఉండగానే ఆమెకు తరచు వాళ్లబావ దగ్గరనుండి ఉత్తరాలు వచ్చేవి. నేను వెక్కిరిస్తూ ఉండే దాన్ని.

"అబ్బే, ఏమీలేదు రమా! ఏదో కాలక్షేపానికి వ్రాసుకోవటం తప్ప'' అనేది. కాని, బావ అంటే ఆమెకు చాలా ఇష్టమని మాత్రం చెప్పింది. ఇంటరయిపోయింది. ఇద్దరం ఆనర్సులో చేరాం. హాస్టల్లో కూడా మేం ఒక్కగదిలోనే ఉండేవాళ్లం. అప్పుడు చెప్పింది సెలవల్లో వాళ్ల బావ అమెరికా వెళ్లాడని. వెళ్తూఉంటే తను అడిగిందట: 'ఏం చదవను, బావా' అని 'ఆనర్సులో చేరి పూర్తి చెయ్యరాదా? నాకు అదే మంచిదనిపిస్తోంది?' అన్నాడట. అలాగే ఆనర్సులో చేరింది; అసలు బి. ఏ చదివి 'లా'లో చేరాలని అనుకున్న రాధ.

మొదటి సంవత్సరంలో అంతా ఉత్తరాలు వచ్చేవి. తనూ తరచు రాసేది. ఆ సెలవుల్లో ఇళ్లకెళ్లాం. మళ్లా వచ్చేసరికి రాధలో నే నూహించలేని మార్పు వచ్చింది. ఆ చురుకుతనం పోయింది. ఏదో పోగొట్టుకున్నట్లు ఉండేవి కళ్లు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండేది ఒక్కొక్కసారి రాత్రి మెలకువ వచ్చి చూస్తే, వెక్కివెక్కి ఏడుస్తూ ఉండేది.

"ఎందుకు రాధా? నాతో చెప్పవా ? ఇంతేనా మన స్నేహం'' అని బతిమాలేదాన్ని.

కాని "వద్దు రమా! నన్ను చెప్పమని అడగకు. ఇప్పుడు చెపితే మంచిదికాదు. ఎప్పుడో ఒకరోజు నేనే చెప్తాను. నన్ను బలవంతం చెయ్యకు. ఈ ఒక విషయం నీ దగ్గర దాస్తున్నందుకు నన్ను మన్నించు'' అనేది నా వళ్లో పడుకునే.

అలా అంటున్నదాన్ని ఏమని బలవంతం చెయ్యను ? ఏమీ చెయ్యలేక ఊరుకునే దాన్ని దానికి ఉత్తరాలు వచ్చేవి. కాని, జవాబులు వ్రాసేది కాదు. ఒక్కొక్కసారి చదవకుండానే పడేసేది. వాళ్ల బావ—ఫొటో మాత్రం ఎప్పుడూ టేబిలుమీదే ఉండేది. నా కేమీ అర్థమయేదికాదు. పోనీ, వాళ్ల నాన్నగారు ఏమైనా అన్నారేమో అంటే 'ఏ విషయంలోనూ మా నాన్నగారు నా ఇష్టాన్ని కాదనరు రమా'' అని ఎన్నోసార్లు నాతో చెప్పింది. అడిగితే ఏడుపుతప్ప మరే సమాధానం రాదు. అందుకని నా కేమీ తెలిసేదికాదు.

అలాగే కాలం గడిచిపోయింది కడపటి సంవత్సరంలోకి వచ్చాక వాళ్ల బావ వచ్చాడని చెప్పింది. కాని, ఎక్కడా సంతోషమే లేదు ముఖంలో అన్నాళ్ల తర్వాత స్నేహితుడు వస్తేనే, ఎంతో ఆనందంగా ఉంటుందే, అలాంటిది తను ప్రేమిస్తున్న బావ తనను ప్రేమిస్తున్న బావ, పెళ్లిచేసుకోబోయే వ్యక్తి వస్తున్నాడంటే ఎంత ఆనందంగా ఉండాల్సింది ? అలాటిది, ఆ ఆనందంలేదు సరికదా, ఏదో ఆందోళన, భయం, దుఃఖం—ఇవీ నాకు ఆమెలో కనిపించినవి.

పండగ సెలవల్లో ఇంటికి వెళ్లలేదు చదువుకోవాలనే సాకుతో. ఒకరోజు లైబ్రరీ నుండి ఇంటికి వచ్చేసరికి ఆమెపేర ఒక పెళ్లి శుభలేఖ మరో ఉత్తరం ఉన్నాయి. ఆ శుభలేఖ చూశాక, విచారం, సంతోషం—రెండూ కలిసి కనిపించాయామె మొఖంలో. ఏదో బరువు తీరిపోయినట్లు నిట్టూర్పు విడిచింది. నా చేతికి ఇస్తుంది అనుకున్నాను కాని ఇవ్వకుండా ఉత్తరం తీసి అది చదువుతూనే తెల్లగా పాలిపోయింది. నేను అర్థం కాక, అలాగే నిలబడ్డా. ఆమె కళ్లవెంబడి నీళ్లుకారి, ఆమె చేతిలోని ఉత్తరంమీద పడ్డాయి

'రాధా' అన్నాను ఆమె భుజంమీద చెయ్యివేసి.

'రమా' అంది నన్ను కౌగలించుకొని బావురుమంటూ,

'ఏమయింది రాధా' అన్నాను ఆమె—ఏం చెప్పలేక బావురుతూ.

ఏదో చెప్పబోయి, మళ్లీ ఏమనుకుందో 'ఏంలేదు రమా' అంది కళ్లు తుడుచుకుంటూ. కాని ఆమె దుఃఖం ఆగడంలేదు. నాతో పంచుకోడానికి ఇష్టం లేదనుకుని ఆమె నొక్కర్తినీ 'రూం'లో వదలి వెళ్లిపోయాను. తర్వాత కూడా నా కేమీ చెప్పలేదు.

ఫైనల్ పరీక్షలు రాసేశాం. ఆఖరి పరీక్ష వ్రాసి వచ్చాం. రాధపేర రిజిస్టర్డు కవరు వచ్చింది; విప్పి తీసింది. ఒక ఫొటో, ఒక ఉత్తరం. ఫొటో చూసి, నాకిచ్చింది. చూశాను. ఆశ్చర్యంతో ఫొటో చేతిలోంచి జారిపోయింది. అది ఒక పెళ్లిఫొటో. రాధావాళ్ల బావ, మరొకమ్మాయి. ఆ అమ్మాయి కూడా అందంగానే ఉంది. రాధ పోలికలు ఎక్కడో కనిపిస్తున్నాయి. వంగి ఫొటో తీశాను. వెనకాల 'రాధక్కకు ప్రేమతో లీల' అని వ్రాసిఉంది.

'ఏమిటి రాధా ఇది ?' అన్నాను.

మాటాడకుండా చేతిలోని ఉత్తరం ఇచ్చింది. చిన్న ఉత్తరం అది:

"ప్రియమైన రాధక్కకి,

అక్కా, నువ్వు మా పెళ్లికి వస్తావని, ఎంతో ఆశతో ఎదురు చూశాను. ఆఖరి క్షణంలోనైనా వస్తావనుకున్నాను. కాని ఎందుకో నువ్వు రాలేదు. పరీక్షలని రాలేదా అక్కా ? అలా అయితే ఒక ఉత్తరం అన్నా వ్రాయలేదేం ? నా మీద కోపం వచ్చిందా ? నే నేం చేశానక్కా ? పోనీలే. నువ్వు రాకపోయినా, నేను నీ పెళ్లికి తప్పక వస్తాను. బావగారి చదువు ఈ సంవత్సరంతో అయిపోతుంది కదా ? పెళ్లెప్పుడు ? నాకు చెప్పవా ?

బావ కులాసాగానే ఉన్నారు. ఎందుకో కాని నీ పేరెత్తితేనే చికాకు పడుతున్నారు. నా కర్థం కావడంలేదు. నువ్వు పెళ్లికి రాలేదని కోపమేమోలే పోనీ, పరీక్షలైపోయాకైనా మా ఊరు రా. రెండు రోజులుండి వెళ్దువుగాని.

ఇందుతో మా పెళ్లిఫొటో పంపుతున్నా. బాగుందా? జవాబుకోసం ఎదురుచూస్తూ ఉంటాను.

"నీ చెల్లెలు, లీల.''

చదివాను, కాని, ఏమీ అర్థంకాలేదు.

'ఏమిటి రాధా! నా కేమీ బోధపడటంలేదు' అన్నాను ఉత్తరం మడుస్తూ.

నవ్వింది: "ఇన్నిరోజులూ నేను నీ దగ్గర దాచిన విషయం ఇదే రమా! నీకు ఎప్పుడో ఒకసారి నేనే చెప్తానన్నానుకదా. ఇంక చెప్పవచ్చు, చెప్తా విను.'' అని మొదలుపెట్టింది:

'నాకు ఇంటర్‌లో బావదగ్గరనుండి ఉత్తరాలు వచ్చేవి గుర్తుందా ? అప్పుడు మాకు ఏ విధమైన అభిప్రాయమూ ఉండేదికాదు ఒకరంటే ఒకరికి. అన్ని విషయాలగురించి చర్చించుకునే వాళ్లం. ఒకరి అభిప్రాయా లొకరికి తెల్పుకునేవాళ్లం. అప్పుడే నాకు బావఅంటే అదొక రకమయిన ఇష్టం కల్గింది. బావది అతి సున్నితమయిన హృదయం తొందరగా ఒక నిర్ణయానికి రాడు. ఏదన్నా ఒక నిర్ణయానికి వస్తే మార్చుకోడు. ఎవరిమీదా సాధారణంగా కోపంరాదు. వచ్చిందంటే దాన్ని పోగొట్టటం బ్రహ్మదేవుడి తరం కాదు. తన

—33 వ పేజీ చూడండి

# అపార్థం

23—పేజీ తరువాయి

వేవో కొన్ని సిద్ధాంతాలుండేవి. అవి ఆచరణలో పెట్టటంకోసం ప్రయత్నిస్తూ ఉండేవాడు.

'జీవితంలో నువ్వు కోరేదీ, వాంఛించేదీ ఏమిటి బావా ?' అని అడిగాను ఒకసారి.

'మంచి ఉద్యోగం, నన్ను ప్రేమించి, సుఖ పెట్టగల భార్య, చక్కని పిల్లలు ఉంటే చాలు రాధా! నాకు పెద్దఆశలు, ఆశయాలు లేవు. అది గొప్పతన మవునో కాదో కూడా నాకు తెలియదు. నేను సుఖపడాలి; నా వాళ్లని సుఖపెట్టాలి. నా వల్ల ఎవరూ అనవసరంగా బాధపడకుండా ఉంటే చాలు. నలుగురితో మంచిగా పోతే నాకు తృప్తి.' అన్నాడు.

'మంచి ఉద్యోగం అంటే ?' అన్నాను.

'నన్ను, నా కుటుంబాన్ని పోషించుకునేందుకు, కొద్దిగా దాచుకునేందుకు సరిపోయే రాబడి గలది నాకు ఇంజనీరింగ్ అంటే చాలా ఇష్టం అని నీకు తెలుసుకదా. నేను చదువుతున్నదీ ఇంజనీరింగే కనుక నాకు అభిరుచిఉన్న ఉద్యోగమే వస్తుందిలే' అన్నాడు.

'మరి నీ భార్య ఎటువంటిదయి ఉండాలి ? చక్కనిది, చదువుకున్నది, డబ్బున్నది కావాలా ?' అని అడిగాను.

'లేదు రాధా! అవేమీ అత్యవసరంకాదు. ఉంటే సంతోషమే నాకు; కాని, లేకపోయినా ఫరవాలేదు. కొద్దిగా చదువుకున్నా చాలు అందమైనది కాక పోయినా, ఫరవాలేదు నాకు కావలసిందల్లా ఆ అమ్మాయి నెమ్మదయినదై ఉండాలి. అలాగని మన్నుతిన్న పాముకాదు సుమా. చురుగ్గాఉన్నా, వినయం ఉండాలి. గర్వంఉండరాదు. నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించాలి. చక్కగా పాట పాడాలి అన్నట్టు' అన్నాడు నన్ను చూసి నవ్వుతూ.

అది నన్ను ఉద్దేశించి అన్నాడో లేదో నాకు తెలియదు. నేను ఏదో పాడతాను గాని, చక్కగా పాడతా ననడానికి వీల్లేదు. పోతే, నన్నే వర్ణించాడనుకో డానికి ఆస్కారంఉంది; లేదు.... నేను చదువు కుంటున్నా. ఇంకా చదువుతాననికూడా తెలుసు. అయినా చదవకకోపోయినా ఫరవాలేదు అన్నాడు. నేను చాలాకీగా ఉంటాను. నెమ్మదిగా ఉండాలి అన్నాడు. మళ్లీ అలాగని మన్నుదిన్నపాము కాకూడ దట దాన్నిబట్టి నాకు అర్థమయిందేమిటంటే తనకి నేనంటే అప్పటికి ప్రత్యేకమయిన అభి ప్రాయం లేదు. చేసుకోమంటే చేసుకుంటాడు బాగా చూసుకుంటాడు. కాని, నన్నే చేసుకోవాలన్న పట్టింపు మాత్రం లేదు. నాకు మాత్రం అతనంటే ఎందుకో చాలా ఇష్టం, ప్రేమ కల్గాయి. ఈ విష యాలు చెప్పిన తరువాత మరీ. "నన్ను ప్రేమించి సుఖపెట్టగల భార్య" అని వనేసరే అనుకోసాగాను "నిన్ను ప్రేమిస్తున్నాను బావా, సుఖపెడతాను కూడా" అని బావతో చెప్పలేక, బావ ఫోటోతో చెప్పేదాన్ని. మా వివాహ ప్రసక్తి ఏమీ రాకముందే బావ అమెరికా వెళ్లిపోయాడు. ఊరికే స్నేహి తులుగా మాత్రం ఉత్తరాలు వ్రాయి రాధా అని చెప్పాడు.' 'అలాగే బావా' అన్నాను.


తను చెప్పినట్లే ఆనర్సులో చేరాను. బావ కోసం ఆనర్సు చదవాలి. మంచి మార్కులతో పాసవ్వాలి అని పట్టుబట్టి చదివాను మొదటి సంవత్సరమంతా. బావ దగ్గరనుండి ఉత్తరాలకోసం ఎదురుచూస్తూ ఉండేదాన్ని. అక్కడి విషయాలు వ్రాసేవాడు. నే నడిగిన ప్రశ్నలకి సమాధానా లిచ్చేవాడు. ఎంతో ప్రేమగా వ్రాసేవాడు.

ఒకసారి తన స్నేహితుడి గురించి వ్రాస్తూ "తను ప్రేమించిన అమ్మాయి మరో వ్యక్తిని పెళ్లి చేసుకున్నదని ఆత్మహత్య చేసుకున్నాడు రాధా! అంతా ఎంత గొప్పప్రేమ అన్నారు. కాని, నేను హర్షించలేకపోయాను. బాధపడ్డాను వాడికోసం. కాని, చచ్చి సాధించే దేముంది? అనిపించింది జీవితాన్ని అంత తేలికగా అంతం చేసుకోవటానికి వాడికి హక్కు లేదనిపించింది. నిజమే! ప్రేమించిన స్త్రీ వద్దంటే, కష్టంగానే ఉంటుంది. కాని, గుండె దిటవు చేసుకోవాలి మానవుడు ఆశాజీవిగా ఉండా లని నా నమ్మకం. అదే నేనయితే ఆమెను మర్చి పోలేకపోయినా, ఆమెకోసం నా జీవితం నాశనం చేసుకోను. నన్ను ప్రేమించని వ్యక్తికోసం నే నెం దుకు బాధపడాలి. మరొకమ్మాయిని, నాకు నచ్చిన మనిషిని కల్సుకుంటే వివాహం చేసుకుంటాను కూడా. మొదట ప్రేమించిన వ్యక్తిని నేను మరిచి పోలేనేమో గాని, క్షమించలేను. అది ఉన్నతమైన ప్రేమకాదని మీ రనవచ్చు. కాని, నాకు మాత్రం రేపుమీద ఆశ ఎక్కువ. నిన్నను మర్చిపోయి, రేపు కోసం జీవించటమే మంచిదని నా నమ్మకం" అని వ్రాశాడు నాకు ఆశ్చర్యంవేసింది. ప్రేమించిన వ్యక్తి కాదంటే, విచారించడట! కాని ఆలోచిస్తే అదే ఒప్పేమో అనిపించింది కాని, ఆ సిద్ధాంతంతో ఎందుకనో ఏకీభవించలేకపోయాను. నా విషయమే తీసికొంటే, 'బావ కాదం'టే మరొకర్ని చేసుకో గలనా ? అది కలలో మాట. చేసుకుంటే బావనే చేసుకోవాలి; లేకపోతే ఇలాగే ఉండిపోవాలి అని నిశ్చయించుకున్నాను ఇది మొదటి ఆనర్సులో ఆ వేసంగులకి మా చిన్నాన్నగారి ఊరు వెళ్లాను అదే నా జీవితాన్ని మార్చేసింది రమా! అలా ఎందుకు చెయ్యాలనిపించిందో నాకే తెలియదు.

చిన్నాన్న కూతురు లీల అంటే, నాకు చాలా ఇష్టం. అదికూడా అక్కా, అక్కా అంటూ నాతో చాలా చనువుగా ఉంటుంది. నాకన్నా కొన్ని నెలలే చిన్నది నాకూ, దానికీ పోలికలుంటాయి చక్కని పిల్ల. చిన్నాన్నకి అట్టే డబ్బులేదు. తన వంతు వచ్చిన వాటా ఏదో వ్యాపారంతో పోగొట్టుకున్నాడు. నాన్న సాయం చేస్తానంటే అభిమానం అడ్డు వచ్చి, వద్దుగాక వద్దు అన్నాడు. ఏదో చిన్న ఉద్యో గంతో, చాలీ చాలని జీతంతో కాలం గడుపు తున్నాడు పిల్లల్ని అట్టే పట్టించుకోడు మా పిన్ని వ్యాపారం పోయాక, ఆ దిగులుతో పోయింది. మా లీలే ఇంటికి ఆడదిక్కు అయింది. మిగతా వాళ్లంతా దానికన్నా చిన్నవాళ్లే. అది 4 వ ఫారం చదువుతూ ఉంటే, వాళ్ల అమ్మ పోవటంవల్ల చదువు ఆగిపోంది పాట అంటే ఎంతో ఇష్టం. వాళ్ల ఇంటిప్రక్క జడ్జిగారి అమ్మాయి వీణ నేర్చుకుంటూ ఉంటే, వెళ్లి వినేది దాని కంఠం, ఉత్సాహం చూసి ఆ మేష్టారే ఏమీ డబ్బు తీసుకోకుండా వీణ నేర్పారు. ఆయన దగ్గర నేర్చుకుంది. వీణ చక్కగా వాయిస్తుందని నాన్న ఒక వీణ కొని ఇచ్చారు. గాత్రం

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచు రణకు ఇండియన్ ఇంక్ తో వేసిన కార్టూ నులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" సైజులు ప్ర పరిగణిస్తూ ఉంటాయి.

RATNAM'S N-OIL
(పై పూతకు మాత్రమే)
అంగ నరములు బలహీనత చెంది, చిన్నదైనచో యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/- వి.పి. 1-50. కావలసినవారు ఎడ్రస్సు పంపి ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణము రూ. 25-0-0 లు. వి.పి. రూ. 2-00
డాక్టర్ రత్నం సన్స్, (Estd 190
మలకపేట బిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్ వ
హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)




దక్షిణ ఇండియా ఆఫీసు:
5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

కూడా బాగా పాడుతుంది. దానికున్నదల్లా ఆ పాట, అందం అంతే. చిన్నప్పుడే బాధ్యతలు నెత్తిన పడ్డాయేమో, మానసికంగా చాలా ఎదిగింది. ఒకర్ని సుఖపెట్టడం బాగా తెలుసు ఎదుటివారి మన సెరిగి ప్రవర్తించేది. పనిపాట్లు బాగా చురుగ్గా చేసేది. అదంటే నాకు జాలి, ప్రేమ, అభిమానం అన్నీ. నే నొక్కర్తినే ఆడపిల్లను కావటంవల్ల అది నాకు స్వంత చెల్లెలే అనిపించేది. అది సుఖంగా ఉండాలనీ, చిన్నప్పుడే కష్టాలు పడడంవల్ల, తర్వాతనైనా సుఖపడాలని కోరుకునేదాన్ని. బావకూడా నా లాగే అనేవాడు. లీలకి కూడా తను బావేగా. అందుకని తను కూడా బావతో చనువుగానే ఉండేది. బావకి లీల—పాట అంటే చాలా ఇష్టం ఈ సంగతి నాకు బాగా తెలుసు.

సెలవుల్లో వాళ్ల ఊరెళ్లినప్పుడు లీలతో ఏదో మాట్లాడుతూ ఉంటే, బావ సంగతి వచ్చింది బావ నాకు ఉత్తరాలు వ్రాస్తున్నాడని చెప్పాను.

'బాగా వ్రాస్తాడా అక్కా! ఏం వ్రాస్తాడు' అంటూ కుతూహలంగా అడిగింది. 'నేను రాస్తే జవాబిస్తాడా అక్కా' అంది.

'ఎందుకివ్వడు లీలా' అన్నా.

"ఏమో అక్కా. నేను చదువుకోలేదుగా అందు కని"

"అదేమన్న మాట లీలా! బావకి ఎక్కువ చదువుకున్న అమ్మాయిలంటే అసలు ఇష్టంలేదుట తెలుసా. నీ పాట అంటే ఎంతో ఇష్టంకూడా" అన్నా నవ్వుతూ.

కాని, నా మాటలు విన్న లీల—ముఖంలో వెలుగూ, సంతోషం చూసేసరికి నా కేదో అర్థమయింది. గతుక్కుమన్నాను.

నెమ్మదిగా 'నీకు బావ అంటే ఇష్టమా లీలా' అని అడిగాను

తలవంచుకుని మెల్లిగా చెప్పింది "అవునక్కా! నాకు బావ అంటే చాలా ఇష్టం. ఒక్కొక్కసారి అనిపిస్తుంది నాలో ఏమి ఉందని బావ నన్ను చేసుకుంటాడు? చదువా, డబ్బా, నలుగురిలో తిరగ్గలవా? కాని, మళ్లీ నేనే అనుకుంటా. నా పాటతో బావని మెప్పించలేనా అని. ఏమోఅక్కా! బావ చేసుకుంటే నా అంత అదృష్టవంతురాలు ఉండదు. చేసుకోకపోతే అంత దురదృష్టవంతురాలూ ఉండదు. బావైతే కట్నం లేకుండా చేసుకుంటాడు కాని, మరొకరు, మరొకరూ ఎందుకు చేసుకుంటారు? నాన్న కట్నం ఎలాగూ ఇవ్వలేరు. పోనీ, పెళ్లి మానేస్తానన్నా, నేను బ్రతికేది ఎలా? నా కాళ్లమీద నేను నిలబడ్డానికి తగిన చదువులేదు ఇప్పుడు చదువుకునే అవకాశమూ లేదు నాన్న ఎంత త్వరగా పెళ్లి చేసి, తన బరువు వదిలించుకుందామా అని చూస్తున్నారు. మొన్న ఎవరితోనో చెప్తున్నారు: 'ఏ రెండో పెళ్లివాడికో ఇచ్చి చేసేస్తాను. అదృష్టం ఉంటే, అదే సుఖపడుతుంది, ఏ ఇంజనీరో, డాక్టరో ఎవరొస్తారు? అని నాకెలాగో ఆ రెండో పెళ్లివాడు తప్పడు' అంది.

నేలమీద ఆమె కన్నీళ్లు టపటపా పడ్డాయి.

నాకు జాలివేసింది. దాని ముఖం ఎత్తి, "ఛా, ఏడవకు లీలా! మరేం ఫరవాలేదు. మేమంతా ఉండగా, మీ చిన్నాన్న నిన్ను రెండో పెళ్లివాడికి ఎలా ఇస్తాడు?—నీ కేం భయంలేదు. ఊరుకో" అని ఓదార్చాను.

అది నన్నడిగింది; "బావ నిన్ను చేసుకుంటా డను

# అపార్థం

కుంటున్నానక్కా. మరి చదువుకున్నవాళ్ళంటే ఇష్టంలేదంటున్నావే ?" అని.

"అలా ఏమీ అనుకోవడంలేదు లీలా!" అని సంభాషణ మార్చేశాను.

ఆ రాత్రిఅంతా ఆలోచించాను. లీల—మాటలే నా చెవులో రింగుమంటున్నాయి! "పెళ్లి మానేదామంటే, ఎలా బ్రతకను? డబ్బా, చదువా?...... నా కెలాగూ రెండో పెళ్లివాడు తప్పడు." నా విషయం ఆలోచించా. నేను పెళ్లి మానేసినా ఫరవా లేదు డబ్బుంది. అది పోయినా, చదువుంది. కాలక్షేపానికైనా, మరో వ్యాపకంకోసం అయినా ఉద్యోగం చేసుకోగలను అంతగా కావలిస్తే ఎంత కట్నమయినా ఇచ్చి మరొకర్ని చేసుకోగలను నన్ను చేసుకునేందుకు ముందుకు వచ్చేవాళ్లెందరో ఉంటారు. ఇక బావ సంగతా! అతని కెలాగా నామీద ప్రత్యేకమైన ప్రేమలేదు. నేనంటే

క్లబ్బులో పేకాట జోరుగా సాగుతోంది. కొత్తగా వచ్చిన రంగారావుగారు తెగ పోగొట్టుకుంటున్నాడు. వంద, రెండు వందలు, అయిదు...చూసిన వారంతా ఆశ్చర్యపడిపోయారు.

"ఏమిటండీ ఈ డబ్బంతా చెట్టుమీదనించి కోసుకొస్తున్నారా?" అని అడిగాడు ఒకాయన.

"ఛాఛా! మా ఆవిడని చెట్టంటారేమిటండీ!" అన్నాడు రంగారావుగారు.

కె. వి. ఎస్.

ఇష్టంఉంది. చేసుకుంటా ననుకుంటూ ఉండవచ్చు. నన్ను, లీలను నిలబెడితే నన్నే ఎంచుకుంటాడు కూడా. ఇన్ని దినాల సహవాసం తరువాత ఆమాత్రం ధైర్యముంది. చేసుకుందామని ఉన్నట్టుకూడా ఈ మధ్య వ్రాసిన ఉత్తరాలు చెప్తున్నాయి. కాని ఇక్కడితో నేను ఆపేస్తే, లీలను చేసుకుంటాడు. లీలలో బావ కోరిన గుణాలు ఉన్నాయి. బావని ప్రేమిస్తోంది; సుఖపెడుతుంది. నేను బావను చేసుకోకపోతే, లీల సుఖపడుతుంది బావ బాధపడడు. "ప్రేమించిన అమ్మాయి కాదంటే, మరొకమ్మాయిని చేసుకుంటా" అన్నాడుగా. కాని, నన్ను క్షమించడేమో. ఎందుకు క్షమించడు? అంత కఠినాత్ముడా! కాని, బావను వదులుకోగలనా? ఇన్ని దినాలూ ప్రేమతో పెంచుకున్న ఆశలూ, మమతలూ ఒక్కసారి త్రుంచుకోగలనా? లీల, బావతో సుఖంగా కాపురం చేస్తుంటే మనస్ఫూర్తిగా ఆనందించగలనా? అంత నిగ్రహం నాకు ఉంటుందా ? స్వార్థం కొంచెంసేపు వెనక్కి లాగితే

మానవత ముందుకి నెట్టింది. వాళ్లోని, మంచి త్యాగం చెయ్యమంటే 'వద్దు. తన్ను మాలిన ధర్మం' అని తర్కించేసింది వాళ్లోని చెడు. ఒకంతట నిర్ణయానికి రాలేకపోయాను. కాని, చివరికి మంచితనమే గెల్చింది. నా మనస్సు ఎవరికీ తెలియకముందే, నేను బావకి మాట ఇవ్వకముందే, ఎవరికీ తెలియకుండా, నేను నా మనసుని మార్చుకోవాలి. నా ఆశలు అడియాసలు చేసుకోవాలి అనుకున్నా. ఏమైనా సరే; లీలకు, బావకు పెళ్లిజరగాలి అనుకున్నా.

మర్నాడు చిన్నాన్నతో "బావ వచ్చిందాకా ఆగు చిన్నాన్నా! బావ చేసుకోనంటే అప్పుడు మరో సంబంధం చూడవచ్చు. ఇప్పుడదేమంత పెద్దదయి పోయిందని, పెళ్లి తొందర" అన్నాను.

'సరేలేవే' అన్నాడు ఏ కళనున్నాడో.

అంతే; బావకి ఉత్తరాలు వ్రాయడం మానేశాను నాందిగా. కాని, అది చాలదు. బావ పూర్తిగా నన్ను వదులుకోవాలంటే, తన మనసు బాధపడాలి. నా మీద కసి కలగాలి. అందుకని ఒక ప్లాను వేశా. లీలకి ఉత్తరాలు వ్రాసేదాన్ని; అందులో నా స్నేహితుడంటూ ఒక డాక్టర్ని సృష్టించాను. మేం ప్రేమించుకుంటున్నామని, పెళ్లి చేసుకుంటున్నామని వ్రాసేదాన్ని. బావ నాకు ఉత్తరాలు వ్రాసేవాడు. 'ఎందుకు రాధా! ఈ మౌనం? నా మీద కోపమా? నే నేం చేశాను?' అని బ్రతిమాలేవాడు. "ఇదుగో, మర్యాదగా రాస్తావా మంచిది; లేకపోతే వచ్చి పెళ్లిచేసుకుని చెవులు మెలేస్తా" అని చిలిపిగా కోప్పడేవాడు తన ఉత్తరాలు చదివితే, ఎక్కడ నా నిర్ణయం మారుతుందో అని, అవి చదవకుండానే పడేసేదాన్ని. లీల బావకి ఉత్తరాలు రాయటం మొదలుపెట్టింది. ఎడ్రసు ఇచ్చింది, రాయమని ప్రోత్సహించిందీ నేనే. అది ఆ సంగతులూ, ఈ సంగతులూ వ్రాస్తూ, నా గురించీ, నా డాక్టరు ఫ్రెండును గురించీ రాసేది అమాయకంగా. నాకు కావలసింది కూడా అదే. మెల్లమెల్లగా బావకి నామీద కోపం వచ్చింది. ఉత్తరాలు వ్రాయటం మానేశాడు. లీలకే వ్రాసేవాడు. ఇండియా వచ్చేశాక, మొదట దానిదగ్గరకే వెళ్లాడు. నా డాక్టరు ఫ్రెండు సంగతి తెలుసుకోటానికి, దానికి నేను వ్రాసిన ఉత్తరాలన్నీ చదివాడు. కల్పించీ, కథలల్లీ నేను వ్రాసిన విషయాలన్నీ నిజమనుకున్నాడు. నేను మోసం చేశాననుకున్నాడు. నాకు ప్రతీకారం తాను లీలను వెంటనే పెళ్లిచేసుకోవటమే అనుకున్నాడు. అందులోనూ, లీలదగ్గర తను కోరిన గుణాలన్నీ ఉన్నాయేమో, పెళ్లిచేసుకున్నాడు కోరి.

'నాన్నగారికి ఈ విషయాలేమీ తెలియవుగా. బావ లీలను చేసుకుంటానంటే 'పోనీ; నాకు అదీ, రాధ సమాధానమే, చేసుకో'మన్నారు.

'ఒక రోజు నాకు శుభలేఖ, ఉత్తరం వచ్చాయి, గుర్తుందా? అంటూ పెట్టెతీసి అవి తెచ్చింది. ఇది లీల పంపిన శుభలేఖ. ఇది బావ రాసిన ఉత్తరం.' అంటూ నా చేతి కిచ్చింది. చదివాను:

రాధా!

నువ్వింత దుర్మార్గురాలి వనుకోలేదు. ఏ ఉద్దేశమూ లేని నాకు ఉత్తరాలు రాసి, ప్రేమగా మాట్లాడి కవ్వించి నువ్వంటే అభిమానం పెంచుకునేలా చేశావు. తీరా నేను ప్రేమ ప్రకటించ

# అపార్థం

చేయటానికి ఒప్పుకున్నావు. నీ కిదొక ఆటలా ఉంది. మనుష్యుల జీవితాలతో ఆడటం మంచిది కాదు. నా స్నేహితుడు ఆత్మహత్య చేసుకున్నాడు కాని, నేనంత తెలివితక్కువవాడినికాదు. నీవు కాకుంటే మరోకరు, నీకన్నా ఉత్తములు.

ఆ 'డాక్టరు' విషయం నాకు వ్రాసిఉంటే, సంతోషించేవాణ్ణి, నిన్ను క్షమించేవాణ్ణికూడా. కాని, అంతా దొంగచాటుగా చేసినందుకు నాకు నువ్వంటే అభిమానం పోయి, అసహ్యం వేస్తోంది. పోనీ, ఆ డాక్టరునైనా చేసుకో. అతన్నీ కూడా దగా చేయకు.

ఇక ఎప్పుడూ నీ ముఖం నాకు చూపవద్దు. నా పెళ్లికికూడా నువ్వు రానక్కరలేదు.

నిన్నెప్పుడూ క్షమించలేను.

శ్రీధర్


దేవిక


సౌందర్య రహస్యం...

'లక్స్ వల్ల నా చర్మ సౌందర్యం అతిమనోహరం'

అనుచున్నది ఈ సుందర తార

దేవిక ఇలా చెప్పుచున్నారు: నా సౌందర్య సంరక్షణ రోజూ లక్స్‌తో ప్రారంభం. దాని శుద్ధమైన, సౌమ్య నురుగ నాకు ప్రీతి... నా చర్మ సౌందర్యానికి అదే మైనది! మరి మీ చర్మ సౌందర్యానికి కూడాను. మీ చర్మ సౌందర్య సంరక్షణ గురించి సరియైన లక్స్ శ్రద్ధ వహించుగాక!






లక్స్ టాయిలెట్ సబ్బు సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు. 4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS. 146-140 TL

ప్రేరణ కింగేద్దామన్నంత కోసం వచ్చింది ఆ మాట అన్నా! 'ఇంత మూర్ఖు డనుకోలేదు రాధా! మీ బావ' అని.

'అలాన్ని ఏమీ అనకు రమా! ఆ పరిస్థితుల్లో ఏ వ్యక్తైనా అంతే. నేను కోరుకున్నది జరిగింది. నాకు ఆ తృప్తి చాలు. నా జీవితం ఎలాగన్నా గడిచి పోతుంది'.

'ఎందుకు చేశావు రాధా ఈ త్యాగం? ఎవరు సంతోషించాలి ? చివరకు శీలకి కూడా నువ్వు చేసిన మేలు తెలియదు; తెలిస్తే తను బాధ పడు తుంది. ఈ సంగతి తెలిస్తే మీ బావ ఎలా మారిపోతాడో! నాతో ఎందుకు చెప్పలేదు రాధా! ఈ మాట ముందే? వద్దంటాననే కదూ ?'అన్నాను.

'అవును రమా! అసలే ఊగులాడుతున్న మనస్సు, స్వార్థంవైపుకి వంగిపోవటం తేలిక. నువ్వు నా సుఖం కోరి, నన్ను ఇలాంటి పని చెయ్య వద్దంటావు. నాకు కలిగే కష్టాల్ని, నష్టాల్ని విడమర్చి చెప్తావు. నేను చేసుకున్న నిర్ణయాన్ని మార్చగల శక్తి నీ వాదనకుంటుందని నాకు తెల్సు. అందుకనే చెప్పలేదు రమా! ఇప్పుడు పెళ్ళయి పోయింది. వాళ్ళు కులాసాగా ఉన్నారు. ఇక నేను నీకు చెప్పినా ఫరవాలేదు. కాని, రమా ! ఎవ్వరికీ ఈ విషయం చెప్పకు. ఇది నేను కోరి చేసింది. ఎవరి పొగడ్త, సానుభూతి నా కక్కరలేదు. నాకు పక్కాటే చింత. వాళ్ళు కులాసాగా ఉంటే వెళ్ళి చూద్దా మను కున్నా. కాని, బావ నా ముఖం చూడవద్దన్నాడు. వెళితే అతను బాధపడతాడు. ఏదో అంటాడు. అసలు విషయం శీల పసిగడుతుంది. వెళ్ళకపోతే అది బాధ పడుతుంది. కాని, ఫరవాలేదు. ఆ సంతోషంలో, ఆనందంలో నేను రాలేదనే చింత కొంచమే. అదయినా బావ నా పేరు చెవెబితేనే విసుక్కుంటాడు కనక ఎంతో కాలం ఉండదు' అంది.

'మరి నీ సంగతి?' అన్నాను నేను అయోమయంగా.

నవ్వింది ! 'నాకేం ? అందం ఉంది; పాడతాను. ఉద్యోగం ఉంటుంది. డబ్బుంది. పెళ్ళిచేసుకోవా లనుకుంటే ఎవరన్నా చేసుకుంటారు. నా కేం తక్కువ రమా! నీలాంటి స్నేహితురాలున్నంత కాలమూ నా కే లోపమూ ఉండదు' అంది. నేను కటి చిలిపితనం కనిపించింది ఆ మాటల్లో ఎక్కడో. ఎందుకంటే అది ఇక పెళ్ళిచేసుకోదని నాకు రూఢిగా తెలుసు.

'అంతే ఇంకేం చెప్పను ? అలాగే ఉద్యోగం చేస్తూ, పాట ఇంకా శ్రద్ధగా అభివృద్ధి చేసు కుంటూ, కాలం గడిపేస్తోంది. కాని, 'దాని జీవితానికి నిండుతనం లేదు. తీరని వెలితి అది. తీరటానికి దానికి ఇష్టమూ లేదు' అంటూ, పూర్తిచేసింది రమ.

నేను నిశ్చేష్టుడనై అలాగే ఉండిపోయాను. ఇంత చిన్నపిల్ల ఎందుకంత త్యాగం చేసిందో అర్థం కాలేదు ఎంతకీ. ఈ ప్రపంచంలో ఇంత నిస్వార్థపరులూ, మంచివాళ్ళూ, విశాల హృద యులూ ఉంటారా అని ఆశ్చర్యపోయా. కనీసం ఆమె—కథ నలుగురికీ చెప్పటం రచయితగా నా కర్తవ్య మనిపించింది. కాని, ఎవరికీ తన త్యాగం సంగతి తెలియటం ఇష్టంలేని రాధ, నేను వ్రాశానని తెలిస్తే బాధపడుతుంది. అందుకని పేర్లు మార్చి, జరిగిందే కథగా వ్రాశాను. ★


## నేను ఆత్రంగా ఎదురుచూస్తున్నాను

...నా మారు గ్లాక్సో పానం కోసం. శిశువులందరూ గ్లాక్సోను ప్రీతిగా త్రాగుదురు. దానివల్ల వారెంతో బాగుగా పెరుగుచున్నారు. ఎందుచేతననగా బలంగాను ఆరోగ్యవంతంగాను పెరిగేనిమిత్తం శిశువుకు కావలసినట్టి తల్లిపాలలోగల సుగుణమంతయు గ్లాక్సోలో వున్నది. గ్లాక్సో బేబీ పుస్తకం ఉచిత ప్రతికోసం 50 న.పై. తపాలా బిళ్ళలను (తపాలా ఖర్చుల నిమిత్తం) గ్లాక్సో, వుడ్స్ రోడ్, మద్రాస్-2 ఈ చిరునామాకు పంపండి.



Glaxo




గ్లాక్సో-పసిబిడ్డలకు సంపూర్ణ పాల ఆహారము

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లి..

బొంబాయి, కలకత్తా, మద్రాస్, న్యూ ఢిల్లీ